# సినిమా అంతా నవ్వులే..



'ఇది నా 76వ సినిమా. అనిల్ రావిపూడి వండర్‌ఫుల్ స్క్రిప్ట్ ఇచ్చారు. సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. నా అభిమానులు నన్నెలా చూడాలని కోరుకుంటారో.. ఇందులో అలా కనిపిస్తా. అనిల్ ప్రతిసీన్ అద్భుతంగా తీశాడు. సినిమా అంతా నవ్వులే ఉంటాయి. నిర్మాతలు చాలా హ్యాపీగా ఉన్నారు. పనిచేసిన వారంతా ప్రాణం పెట్టి పనిచేశారు. సంక్రాంతికి వస్తున్నాం.. మీరంతా ఫ్యామిలీలతో రావాలి. మామూలుగా ఉండదు ఎంజాయిమెంట్.' అని అగ్ర హీరో వెంకటేశ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్‌బస్టర్ మ్యూజికల్ నైట్ ఈవెంట్'ని మేకర్స్ గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడారు. 'సంక్రాంతికి వస్తున్నాం' మీరంతా కొత్తగా ఫీలయ్యే కామెడీ ఫిల్మ్. చాలా డిఫరెంట్‌గా ట్రైచేశాను. నా ఏడు సినిమాలు హిట్స్ చేశారు. ఇప్పుడు ఎనిమిదో సినిమాతో వస్తున్నా. ఇది నా కెరీర్‌లో బెస్ట్ ఎంటర్టైనర్. మరో బ్లాక్‌బస్టర్ పక్కా. వెంకటేశ్ ఒక టీచర్‌లా, ఒక ఫ్రెండ్‌లా, సడన్‌గా స్టూడెంట్‌లా, మరోవైపు పెద్దమనిషిలా అనిపిస్తారు. ఒక వ్యక్తిలో ఇన్ని క్వాలిటీస్ వుండటం నాట్ ఏ జోక్. వెంకటేష్‌గారితోపాటు పనిచేసిన అందరూ నాకు ఎనర్జీనిచ్చి ముందుకు నడిపించారు. జనవరి 14న మిస్ అవ్వద్దు. హిస్టరీలో వెంకీసార్ ఫ్యామిలీ నేపథ్యంలో వచ్చిన ప్రతి సినిమా బ్లాక్‌బస్టరే. ఇదీ అంతే..' అని అనిల్ రావిపూడి నమ్మకం వెలిబుచ్చారు. బ్లాక్‌బస్టర్ ఆన్‌ది వే.. అంటూ దిల్‌రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా చిత్ర యూనిట్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆయన నమ్మకం నిజమైంది

'బాలకృష్ణగారి కెరీర్లోని గొప్ప సినిమాల్లో ఒకటిగా 'డాకు మహారాజ్' నిలుస్తుందని గతంలో ఓ ప్రెస్‌మీట్ సందర్భంగా నిర్మాత నాగవంశీ అన్నారు. ఆయన ఈ సినిమాను అంత నమ్మారు. ఈరోజు ఆయన నమ్మకం నిజమైంది. ప్రేక్షకుల్లో వస్తున్న స్పందన చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. 2023 సంక్రాంతికి 'వాల్తేరు వీరయ్య'తో హిట్ అందుకున్నా. ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్'తో వచ్చా. సంక్రాంతి నాకు ప్రత్యేకమైన పండుగలా మారిపోయింది. తమన్ సంగీతం, విజయ్ కార్తీక్ ఛాయాగ్రహణం ఈ సినిమాకు ప్రధాన బలాలు. బాలకృష్ణగారి తర్వాత ఈ సినిమాకు మెయిన్ పిల్లర్స్ వీరిద్దరే. మనసుపెట్టి సినిమా చేస్తే దాన్ని ప్రేక్షకులు గుండెల్లో పెట్టుకుంటారని 'డాకు మహారాజ్'తో రుజువైంది.' అని దర్శకుడు బాబీ కొల్లి అన్నారు. ఆయన దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఆదివారం విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకున్నదని టీమ్ ఆనందం వ్యక్తం చేస్తూ ఆదివారం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ వారం అనంతపురంలో సక్సెస్‌మీట్ నిర్వహించనున్నామని, అద్భుతమైన విజయాన్నిచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా, డీవోపీ విజయ్ కార్తీక్ కన్నన్ కూడా పాల్గొన్నారు.

## ఇంట్రడక్షన్ కోసం భారీ ఏర్పాట్లు



విజయ్ దేవరకొండ 'ట్యాక్సీవాలా' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యారు రాహుల్ సంకృత్యాన్. ఆ సినిమా బాగా ఆడటంతో రెండో అవకాశం హీరో నాని రూపంలో తలుపు తట్టింది. అదే 'శ్యామ్ సింగరాయ్'. ఆ సినిమా కూడా మంచి హిట్. ఇప్పుడు ముచ్చటగా మూడో సినిమాను తన తొలి హీరో విజయ్ దేవరకొండతో చేస్తున్నాడు రాహుల్ సంకృత్యాన్. మైత్రీమూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం 1854–78 మధ్య కాలంలో జరిగే కథ అని తెలుస్తున్నది. ఇందులో హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్నట్టు వార్తలు కూడా వస్తున్నాయి. ఇదిలావుంటే ఈ సినిమా షూటింగ్ ఈ నెల చివరి వారం నుంచి మొదలు కానున్నట్టు విశ్వసనీయ సమాచారం. తొలి షెడ్యూల్‌లో విజయ్ దేవరకొండ ఎంట్రీ సీన్స్ తీస్తారట. దీని కోసం ప్రత్యేకంగా సెట్‌ను కూడా వేస్తున్నట్టు తెలుస్తున్నది. సినిమా మొత్తానికి ఈ సీన్ హైలైట్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. ఇందులో విజయ్ సరికొత్త గెటప్‌లో కనిపిస్తారట. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సివుంది.



## ది రైజ్ ఆఫ్ అశోక

సతీష్ నీనాసం హీరోగా నటిస్తూ.. వర్ధన్ నరహరి, జైష్ణవిలతో కలిసి నిర్మిస్తున్న యాక్షన్ అడ్వంచర్ 'ది రైజ్ ఆఫ్ అశోక'. వినోద్ దొండలే దర్శకుడు. ఈ సినిమా షూటింగ్ 80శాతం పూర్తయింది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా మోషన్ పోస్టర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. రోమాంచితమయ్యే నేపథ్య సంగీతంతో హీరోని చూపించిన విధానం, కత్తులు పట్టుకొని ఊచకోత కోస్తున్న హీరో లుక్ ఈ మోషన్ పోస్టర్ హైలైట్స్ అని మేకర్స్ చెబుతున్నారు. ఫిబ్రవరి 15 నుంచి కొత్త షెడ్యూల్ మొదలు కానున్నదని, సతీష్ నీనాసం కెరీర్లో బిగ్గెస్ట్ హిట్‌గా ఈ సినిమా నిలువనున్నదని మేకర్స్ నమ్మకం వెలిబుచ్చారు. బి.సురేష్, అచ్యుత్‌కుమార్, గోపాల్ కృష్ణ దేశ్‌పాండే, సంపత్ మైత్రేయ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: లవిత్, సంగీతం: పూర్చంద్ర తేజస్వి.








